ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సంక్షిప్తి

ప్రభుత్వ న్యాయవాదులు - ఖమ్మం జిల్లా - ఖమ్మం జిల్లాలోని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తిగారి న్యాయస్థానములో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా శ్రీ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, న్యాయవాదిగారిని నియమిస్తూ - ఉత్తర్వులు - జారీచేయడమైనది.

- -

న్యాయ (ఎల్.2) శాఖ

జి.ఓ.ఆర్.టి.నం._____. తేదిః **05.12.2008.**

ఈ క్రింది వానిని _

చదవండిః -

1) జి.ఓ.ఎం.ఎస్.నం.187, న్యాయ శాఖ, తేదిః 06.12.2000.
2) జి.ఓ.ఆర్.టి.నం.1145, న్యాయ శాఖ, తేదిః 18.06.2005.
3) ఖమ్మం జిల్లా కలెక్టరుగారి 2803.2008 మరియు 15.11.2008 తేదీలుగల
లేఖ సంఖ్య ఆర్.సి.సి.5/1821/2008.

-000-

ఉత్తర్వుః

శ్రీ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, న్యాయవాది, ఖమ్మం గారిని ఖమ్మం జిల్లాలోని ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తిగారి న్యాయస్థానములో సహాయ ప్రభుత్వ న్యాయవాదిగా ఆ పదవీ బాధ్యతలను చేపట్టిన తేదీనుండి మూడు సంవత్సరముల కాల వ్యవధికి లేదా ప్రభుత్వము తదుపరి ఉత్తర్వులు జారీచేయువరకు ప్రభుత్వము తరఫున సివిల్ కేసులను నిర్వహించుట కొరకై యిందుమూలముగా నియమించడమైనది. జి.ఓ.ఎం.ఎస్.నం.187, న్యాయ శాఖ, తేదిః 06.12.2000 లోగల సర్వీసు నిబంధనలు ఈయనకు వర్తించును.

2. ఈయనకు నెల ఒక్కంటికి రూ.5,000/- (అక్షరాల ఐదు వేల రూపాయలు మాత్రమే) గౌరవ వేతనము చెల్లించబడును.

3. పై న్యాయవాది పదవీ బాధ్యతలను చేపట్టిన తేదీని ప్రభుత్వమునకు తెలియజేయవలెను.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారి ఉత్తర్వుల మేరకు మరియు వారి పేరిట)

వి సూరి అప్పరావు,
ప్రభుత్వ కార్యదర్శి,
శాసన వ్యవహారములు & న్యాయపాలన**(I/c).**

ఈ క్రింది వారికిః
శ్రీ జమ్ముల శరత్ కుమార్ రెడ్డి, న్యాయవాది, ఖమ్మంగారకి ఖమ్మం జిల్లా కలెక్టరుగారి ద్వారా.
ఖమ్మం జిల్లా కలెక్టరు.
ఖమ్మం జిల్లా మరియు సెషన్స్ న్యాయమూర్తి.
ఖమ్మం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి.
ఖమ్మం జిల్లా కోశాధికారి.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన గణాంకాధికారి, హైదరాబాదు.
సంచాలకులు, సమాచార మరియు పౌర సంబంధాలు, హైదరాబాదు.

ఈ క్రింది వారకి ప్రతులుః
గౌరవనీయ ముఖ్య మంత్రిగారి ముఖ్య కార్యదర్శిగారి ఆంతరంగిక కార్యదర్శిగారికి.
గౌరవనీయ న్యాయ & కోర్టులు, సాంకేతిక విద్య & పారిశ్రామిక శిక్షణా సంస్థల మంత్రిగారి ఆంతరంగిక కార్యదర్శిగారికి.
ప్రభుత్వ కార్యదర్శి, శాసన వ్యవహారములు & న్యాయపాలనగారఆంతరంగిక కార్యదర్శి.
ప్రభుత్వ కార్యదర్శి, న్యాయవ్యవహారములుగారి ఆంతరంగిక కార్యదర్శి.
శ్రీ ఎ.బి.కె. ప్రసాద్ గారు, అధ్యక్షులు, అధికార భాషా సంఘం, హైదరాబాదు.
ప్రత్యేక అధికారి, ఐ.టి.& సి. శాఖ. (ఈ ఉత్తర్వులను www.aponline.com నందు ఉంచడం కొరకు)
నోడల్ అధికారి, న్యాయ శాఖ.
స్టా/ఫై మరియు మి/ప్ర

//ఉత్తర్వుల మేరకు పంపడమైనది //

విభాగాధికారి .